ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
శుక్రవారం 7 జూన్ 2024

తెలంగాణ రాజముద్రలో మా ప్రతిపాదనలు స్వీకరించండి: డీఎస్పీ నాయకులు

కొందుర్గు, జూన్ 6 : తెలంగాణ రాజముద్రలో తమ ప్రతిపాదనలు స్వీకరించాలని కోరుతూ గురువారం మండల తహసీల్దార్ రమేష్ కుమార్‌కు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. డీఎస్పీ మండల కన్వీనర్ డి.రవి మాట్లాడుతూ తెలంగాణ రాజముద్రలో ప్రభుత్వం చేస్తున్న మార్పులను స్వాగతిస్తున్నామని, రాజముద్రలో ఉస్మానియా వర్సిటీ, అంబేడ్కర్, పండుగ సాయన్న, సర్వాయి పాపన్నగౌడ్, సమ్మక్క-సారలమ్మల చిత్రాలను పెట్టాలని కోరారు. రాములు, పెంటయ్య, గోపాల్, నవీన్ తదితరులు ఉన్నారు.

అయ్యయ్యో!

లోక్‌సభ ఎన్నికల్లో ఆసక్తికర ఫలితాలు వెలువడ్డాయి. చేవెళ్ల పార్లమెంటు నుంచి పోటీ చేసిన మొత్తం 43 మంది అభ్యర్థుల్లో ఇద్దరికే డిపాజిట్లు దక్కాయి. మిగిలిన 41 మంది అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతయ్యాయి. ఇందులో ప్రధాన పార్టీ బీఆర్‌ఎస్ అభ్యర్థితో పాటు 21 మంది స్వతంత్ర అభ్యర్థులు, చిన్నా చితక పార్టీలకు సంబంధించి మరో 20 మంది అభ్యర్థులు ఉన్నారు. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గంలో చేవెళ్ల, మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, వికారాబాద్, పరిగి, తాండూరు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. వీటిలో 29,39,057 ఓటర్లున్నారు.




- చేవెళ్ల బరిలో 43 మంది పోటీ.. 41 మంది అభ్యర్థులకు దక్కని డిపాజిట్
- మల్కాజిగిరిలో 22మంది పోటీ.. 20 మందికి ధరావత్ గల్లంతు
- బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులు 'కాసాని', రాగిడి లక్ష్మారెడ్డితో పాటు డిపాజిట్ కోల్పోయిన తెలుగు నటి దాసరి సాహితి
- పరాభవంలో 41 మంది స్వతంత్రులు, 20 మంది వివిధ పార్టీల అభ్యర్థులు

ప్రధాన పార్టీల అభ్యర్థులకు వచ్చిన ఓట్లు

చేవెళ్ల నియోజకవర్గం



అభ్యర్థి: కొండా విశ్వేశ్వర్‌రెడ్డి (బీజేపీ)
వచ్చిన ఓట్లు: 8,09,882
శాతం: 48.34
మెజారిటీ: 1,72,897

మల్కాజిగిరి నియోజకవర్గం



అభ్యర్థి: ఈటల రాజేందర్ (బీజేపీ)
వచ్చిన ఓట్లు: 9,91,042
శాతం: 49.30
మెజారిటీ: 3,91,475

చేవెళ్ల నియోజకవర్గం



అభ్యర్థి: డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి (కాంగ్రెస్)
వచ్చిన ఓట్లు: 6,36,985
శాతం: 38.02

మల్కాజిగిరి నియోజకవర్గం



అభ్యర్థి: సునీతా మహేందర్‌రెడ్డి (కాంగ్రెస్)
వచ్చిన ఓట్లు: 5,99,567
శాతం: 29.83

చేవెళ్ల నియోజకవర్గం



అభ్యర్థి: కాసాని జ్ఞానేశ్వర్ (బీఆర్‌ఎస్)
వచ్చిన ఓట్లు: 1,78,968
శాతం: 10.68

మల్కాజిగిరి నియోజకవర్గం



అభ్యర్థి: రాగిడి లక్ష్మారెడ్డి (బీఆర్‌ఎస్)
వచ్చిన ఓట్లు: 3,00486
శాతం: 14.95

మల్కాజిగిరిలో డిపాజిట్ కోల్పోయిన అభ్యర్థులు

అభ్యర్థి	పార్టీ	వచ్చిన ఓట్లు
అనితారెడ్డి శీలం	బీఎస్పీ	4,779
రాగిడి లక్ష్మారెడ్డి	బీఆర్‌ఎస్	3,00,486
అప్పారావు కొండ	ఆర్‌ఎస్‌పీపీ	1,162
చామకూర రాజయ్య	ఎస్‌జేపీఐ	723
జువ్వ ఫణికుమార్‌చౌదరి	జేబీఎన్‌పీ	508
నర్ర సుఖేందర్‌రెడ్డి	వీఆర్‌పీ	694
పెద్దపల్లి సందీప్	బీవైడీ	933
మోయిన దుర్గాప్రసాద్‌యాదవ్	డీఎస్పీ	789
యాదీశ్వర్ నక్క	టీపీపీ	494
కంటె సాయన్న	ఇండిపెండెంట్	539
చిరిపిరెడ్డి రమేష్	ఇండిపెండెంట్	987
తల్లాడ వెంకటేశ్వర్లు	ఇండిపెండెంట్	6,800
దొంతుల భిక్షపతి	ఇండిపెండెంట్	1,821
పెసరికాయల పరీక్షిత్‌రెడ్డి	ఇండిపెండెంట్	1,835
బంజపల్లి సుధారాణి	ఇండిపెండెంట్	1,069
భరత్ సుదర్శన్	ఇండిపెండెంట్	1,643
మోతం సంపత్	ఇండిపెండెంట్	1,137
రాజేష్ మిశ్రా	ఇండిపెండెంట్	11,110
వైష్ణవి ప్రసాద్	ఇండిపెండెంట్	1,912
ఆర్.సుబేందర్ సింగ్	ఇండిపెండెంట్	467

లోక్‌సభ ఎన్నికల్లో పలువురికి డిపాజిట్లు గల్లంతు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్/మేడ్చల్, జూన్ 6): లోక్‌సభ ఎన్నికల్లో ఆసక్తికర ఫలితాలు వెలువడ్డాయి. చేవెళ్ల పార్లమెంటు నుంచి పోటీ చేసిన మొత్తం 43 మంది అభ్యర్థుల్లో ఇద్దరిని మాత్రమే ప్రజలు ఆమోదించారు. మిగిలిన 41 మంది అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతయ్యాయి. ఇందులో ప్రధాన పార్టీ బీఆర్‌ఎస్ అభ్యర్థితో పాటు 21 మంది స్వతంత్ర అభ్యర్థులు, చిన్నాచితక పార్టీలకు సంబంధించి మరో 20 మంది అభ్యర్థులు ఉన్నారు. చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గంలో చేవెళ్ల, మహేశ్వరం, రాజేంద్ర నగర్, శేరిలింగంపల్లి, వికారాబాద్, పరిగి, తాండూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 29,39,057 ఓటర్లు ఉన్నారు. మేనెల 13వ తేదీనా ఎన్నికలు జరిగాయి. జూన్ 4వ తేదీన చేవెళ్ల మండలం గొల్లపల్లిలోని బండారు శ్రీనివాస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు ఎంతో ఉత్కంఠ భరితంగా జరిగింది. 24 రౌండ్లలో జరిగిన ఈ లెక్కింపులో మొదటి రౌండ్ నుంచి చివరి వరకు బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆధిక్యతను చాటారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఘోర పరాభవం ఎదురైంది. ఈయనకు డిపాజిట్ కూడా రాలేదు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల తమ డిపాజిట్‌ను కాపాడుకునేందుకు మొత్తం ఓట్లలో 1/6 ఓట్లు పొందాలి. పోలైన ఓట్లలో ఆరో వంతు (16.66) ఓట్లు పొందాల్సి ఉంటుంది. స్వతంత్ర అభ్యర్థులు, చిన్న చితక పార్టీలు గల్లంతయ్యాయి. 21 మంది అభ్యర్థులకు కేవలం వేయి లోపు ఓట్లు రావడం గమనార్హం.

మల్కాజిగిరిలో ...

మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల్లో మొత్తం 22 మంది అభ్యర్థుల్లో ఇద్దరిని మాత్రమే ప్రజలు ఆమోదించారు. మిగిలిన 20 మంది అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతయ్యాయి. ఇందులో ప్రధాన పార్టీ బీఆర్‌ఎస్ అభ్యర్థితో పాటు 19 మంది స్వతంత్ర అభ్యర్థులు, చిన్న చితక పార్టీలకు చెందినవారున్నారు. మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఎల్‌బీనగర్, ఉప్పల్, మల్కాజిగిరి, కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 39,79,596 ఓటర్లు ఉన్నారు. జూన్ 4వ తేదీన కీసరలోని హోలీ మేరీ ఇంజనీరింగ్ కాలేజీలో ఓట్ల లెక్కింపు ఎంతో ఉత్కంఠ భరితంగా జరిగింది. 21 రౌండ్లలో జరిగిన ఈ లెక్కింపులో మొదటి రౌండ్ నుంచి చివరి వరకు బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఆదిక్యతను చాటారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికు ఘోర పరాభవం ఎదురైంది. లక్ష్మారెడ్డికి 3,00,486 ఓట్లు వచ్చాయి. ఈయనకు డిపాజిట్ కూడా రాలేదు.

చేవెళ్లలో డిపాజిట్ కోల్పోయిన అభ్యర్థులు

అభ్యర్థి	పార్టీ	వచ్చిన ఓట్లు
కొండా విశ్వేశ్వర్‌రెడ్డి	ఏఐఎఫ్‌బీఆల్	3,748
పి. గోవింద్	బీఎంపీ	611
చింతలగారి వెంకటస్వామి	బీఐపీ	436
తోట్ల రాఘవేందర్ ముదిరాజ్	డీఎస్పీ	1,648
దుర్గాప్రసాద్ టి	పీపీపీ	1,139
నరసింహారెడ్డి ద్యాప	టీఆర్‌పీ	525
పాలమాకుల మధు	ఐపీబీపీ	430
ఫణిప్రసాద్ కటకం	ఎస్‌జేపీఐ	1,426
మహ్మద్ అబ్దుల్ ఖావి అబ్బాసి	ఏఐఎమ్‌ఈఈఈఎం	635
మహ్మద్ సలీం	ఆర్‌పీసీ(సెక్యులర్)	2,373
మహ్మద్ షకీల్	డీజేపీ	1,647
బీపీ రమేష్ నాయుడు	ఎస్‌పీ(ఇండియా)	1,495
రాములు బింగి	వైటీపీ	4,284
రంజిత్‌రెడ్డి గాదె	ఆర్‌ఎస్‌పీ	1,698
శ్రీదేవి ఎం	ఏడీఆర్‌పీ	2,688
సానెం రాజుగౌడ్	పీఏపీ	971
సుగురు శ్రీనివాస్	జేఎస్‌పీ	1,386
సుధాకర్ వనం	ఎంసీపీఐ(యునైటెడ్)	581
సేరుబాయి వసంత్‌కుమార్	ఆర్‌ఎస్‌పీపీ	312
అమీర్ సాజిద్	ఇండిపెండెంట్	228
అంకగాల ప్రవీణ్‌కుమార్	ఇండిపెండెంట్	488
ఆంజనేయులు నీరటి	ఇండిపెండెంట్	449
ఈసరి సూర్యప్రకాశ్‌రెడ్డి	ఇండిపెండెంట్	583
కత్తుల యాదయ్య	ఇండిపెండెంట్	1,155
కావలి సుకుమార్	ఇండిపెండెంట్	397
కండికేకర్ శ్రీనివాస్	ఇండిపెండెంట్	446
గోనె శ్రీనివాస్‌రెడ్డి	ఇండిపెండెంట్	752
గోవింద్‌లాల్	ఇండిపెండెంట్	661
జనపాల దుర్గాప్రసాద్	ఇండిపెండెంట్	1,517
జలీల్ హైమద్	ఇండిపెండెంట్	1,510
వి. పాండు	ఇండిపెండెంట్	1,075
జి. మల్లేశంగౌడ్	ఇండిపెండెంట్	1,240
మహమ్మద్ ఇక్బాల్	ఇండిపెండెంట్	494
మహ్మద్ అఫ్సర్ ఖుద్దూస్	ఇండిపెండెంట్	179
మహ్మద్ అలీ	ఇండిపెండెంట్	248
మహ్మద్ పాషా	ఇండిపెండెంట్	628
మహమ్మద్ ముస్తాఫా రిజ్వాన్	ఇండిపెండెంట్	301
మహ్మద్ రియజుర్ రెహ్మన్ షేక్	ఇండిపెండెంట్	285
విశ్వకర్మ సప్తగిరి	ఇండిపెండెంట్	489
సాహితి దాసరి	ఇండిపెండెంట్	1,938



డిపాజిట్ కోల్పోయిన తెలుగు నటి దాసరి సాహితి

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమాని, నటి దాసరి సాహితి ఎన్నికల బరిలో దిగారు. పొలిమేర, పొలిమేర-2 సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్న నటి సాహితీ చేవెళ్ల లోక్‌సభ ఎన్నికలో పోటీ చేశారు. ఆమెకు 1,938 ఓట్లు మాత్రమే వచ్చాయి. డిపాజిట్ కూడా దక్కలేదు.

పోలింగ్ వివరాలు

పార్లమెంటు	చేవెళ్ల	మల్కాజిగిరి
మొత్తం ఓట్లు	29,39,057	39,79,596
పోలైన ఓట్లు	16,68,931	19,34,065
నోటాకు	6,423	13,366
రిజక్ట్ అయినవి	221	222

బడిఈడు పిల్లలంతా బడిలో ఉండాలి

బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక



మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

రంగారెడ్డి అర్బన్/ శంషాబాద్ రూరల్, జూన్ 6 : బడిఈడు పిల్లలంతా బడిలో ఉండాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడి బాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుకు దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడమే ప్రభుత్వం ఉద్దేశమన్నారు. బడి బయట పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్య అనేది ప్రాథమిక హక్కు అన్నారు. అంగన్‌వాడి బడిలో చదువుతున్న ఐదేళ్లు పైబడిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా అంగన్‌వాడి టీచర్లు కృషి చేయాలన్నారు. చదువు లేని వారు కుటుంబానికి, సమాజానికి ఎంత భారమో తెలియచేసి బడులలో చేరేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. మహనీయులంతా ప్రభుత్వ బడుల్లో చదువున్నవారేనని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ బడులలో ఉన్నత చదువులు చదివి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని కలెక్టర్ తెలిపారు. అనంతరం పదో తరగతిలో 9.7 సాధించిన నర్కుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కార్తీక వీణ, అనుష్కలను కలెక్టర్ శశాంక సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈవో సుశీందర్‌రావు, శంషాబాద్ తహసీల్దార్ నాగమణి, ఎంపీడీఓ మున్నీ, సీడీపీఓ షబానా, ఎంఈఓ రాంరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫాంలను సకాలంలో అందించాలి

ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు త్వరగా యూనిఫామ్స్ అందజేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. యూనిఫామ్ పంపిణీపై సంబంధిత అధికారులతో ఆయన గురువారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల కొలతలకు అనుగుణంగా నాణ్యతతో యూనిఫామ్‌లు కుట్టేలా పర్యవేక్షణ జరపాలన్నారు. నిర్దిష్ట గడువులోగా తయారీ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు. యూనిఫామ్స్ తయారీ పూర్తయిన వెంటనే ప్రధానోపాధ్యాయులకు అందించాలన్నారు. ఇప్పటి వరకు 49 శాతం మేరకు యూనిఫామ్స్ సిద్ధం చేశారని కలెక్టర్ చెప్పారు. ప్రతి రోజూ సగటున ఎన్ని యూనిఫామ్స్ తయారు చేస్తున్నారనే తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 10వ తేదిలోపు యూనిఫామ్స్ ఆయా బడులకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, డీఈవో సుశీందర్‌రావు, జిల్లా మెప్మా అధికారి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో అరవింద్ అంత్యక్రియలు

- మే 20న ఆస్ట్రేలియాలో అనుమానాస్పద స్థితిలో మృతి



అంతిమ యాత్రలో కుటుంబ సభ్యులు

షాద్‌నగర్ అర్బన్, జూన్ 6(ఆంధ్రజ్యోతి) : ఆస్ట్రేలియాలో మే 20న అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన అరటి అరవింద్‌యాదవ్ మృతదేహానికి గురువారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. కాగా, అరవింద్ మృతి చెందిన 18 రోజులకు మృతదేహం షాద్‌నగర్‌కు చేరుకోవడంతో కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ చైర్మన్ అగ్గనూరి విశ్వం, బీజేపీ నాయకులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, తలకొండపల్లి మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ తదితరులు మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

30 కిలోల నిషేధిత పత్తి విత్తనాలు స్వాధీనం

- లూర్థునగర్‌లో బీటీ-3 సీడ్స్ పట్టివేత



కొందుర్గు, జూన్ 6 : ప్రభుత్వం నిషేధించిన 30 కిలోల పత్తి విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన కొందుర్గు మండల కేంద్రం శివారు గ్రామమైన లూర్థునగర్‌లో గురువారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై కృష్ణయ్య కథనం మేరకు.. కొందుర్గు పోలీస్ కానిస్టేబుళ్లు ఎండీ అమీర్ సోహైల్, ఎం.రంగయ్యలు గురువారం పెట్రోలింగ్‌లో భాగంగా లూర్థునగర్ గ్రామానికి వెళ్లారు. నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్నారనే సమాచారంతో గ్రామానికి చెందిన సలివిండ్ల లూర్థురెడ్డి ఇంటికి వెళ్లి తనిఖీ చేశారు. ఓ ప్లాస్టిక్ సంచిలో ప్రభుత్వం నిషేధించిన బీటీ-3 పత్తి విత్తనాలు దొరికాయి. దాంతో లూర్థురెడ్డిని ప్రశ్నించగా.. పటాన్‌చెరువుకు చెందిన రాజప్పరెడ్డి వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపాడు. కానిస్టేబుళ్ల ఫిర్యాదు మేరకు లూర్థురెడ్డిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

భారీ వర్షం

- పిడుగుపాటుకు పాడి ఆవు మృతి
- ఈదురు గాలులకు విరిగిపడిన చెట్లు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం
- రహదారులు జలమయం



షాద్‌నగర్ మెయిన్ రోడ్డులో ప్రవహిస్తున్న వర్షపు నీరు



ఆమనగల్లులో విరిగిపడిన చెట్ల కొమ్మలు

ఆమనగల్లు/కేశంపేట/షాద్‌నగర్ అర్బన్/చేవెళ్ల, జూన్ 6: రంగారెడ్డి జిల్లాలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో పలు ప్రాంతాల్లోని రోడ్లు జలమయమయ్యాయి. ఆమనగల్లులో గంట పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఉరుములు, గాలులతో కూడిన వర్షానికి చెట్లకొమ్మలు విరిగి పడ్డాయి. గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కేశంపేట మండలంలో పిడుగులు పడడంతో తూర్పు చౌలపల్లిలో వడ్ల శ్రీనివాసుకు చెందిన పాడి ఆవు మృతి చెందింది. మండలంలోని పాపిరెడ్డిగూడ, ఇప్పలపల్లి, వేములనర్వ, పోమాల్‌పల్లి, కొండారెడ్డిపల్లి, సంగెం గ్రామాలతో పాటు కేశంపేట. కొత్తపేట గ్రామాలలో వర్షం కురిసింది. షాద్‌నగర్ పట్టణంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గింది. ఈదురు గాలులకు ఈశ్వర్‌కాలనీలోని ఎల్‌టీ విద్యుత్ వైర్లు అల్లుకుపోవడంతో మంటలు వచ్చి విద్యుత్ సరఫరా నిలిచింది. అయితే, వర్షానికి ఎలాంటి నష్టమూ జరగలేదని తహసీల్దార్ పార్థసారథి తెలిపారు. చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్ మండలాల్లో ఉరుములు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. మేడ్చల్ జిల్లా మేడ్చల్, కీసరలో వర్షం కురిసింది. మేడ్చల్‌లో విద్యుత్ సరఫరాకు కొంతసేపు అంతరాయం కలిగింది.

గ్రూప్ 1 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

వికారాబాద్, జూన్ 6: గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు వికారాబాద్ అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి గురువారం ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీ, పోలీస్ నోడల్ అధికారులు, రీజినల్ కోఆర్డినేటర్లు, జాయింట్ కస్టోడియన్‌లతో జూన్ 9న నిర్వహించే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ.. జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించేందుకు అన్ని వసతులను సిద్ధం చేశామన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యుత్, టాయిలెట్లు, తాగు నీరు ఉండే విధంగా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. పూర్తి పోలీసు బందోబస్తు మధ్య పరీక్ష నిర్వహణ చేపట్టాలని పోలీస్ అధికారులకు ఆయన సూచించారు. అనంతరం ఎస్పీ కార్యాలయంలో బయోమెట్రిక్‌పై నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి వాసుచంద్ర, టీజీపీఎస్సీ రీజనల్ కోఆర్డినేటర్ రాజేష్, అమరేందర్ కృష్ణ ఉన్నారు.

మంత్రివర్గంలో స్థానంపై టీఆర్ఆర్ ఆశలు!

- ఆ దిశగా ముమ్మర ప్రయత్నాలు?
- ఢిల్లీ పెద్దలతో టీఆర్ఆర్‌కు సత్సంబంధాలు
- సీఎంతో సాన్నిహిత్యం కలిసొచ్చే అవకాశం
- ఉమ్మడి జిల్లా నుంచి రామ్మోహన్‌రెడ్డి పేరు ఉంటుందని ప్రచారం


పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, జూన్ 6: సీఎం రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో స్థానం కోసం పరిగి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావస్తోంది. ఇంకా పూర్తిస్థాయి మంత్రివర్గ విస్తరణ జరగలేదు. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ ముగిశాక మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సీఎం సంకేతాలు ఇచ్చారు. దీంతో ఆశావహుల్లో ఆశలు రేకెత్తాయి. ప్రస్తుతం ఉన్న మంత్రివర్గంలో ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిథ్యం లేదు. సీఎం జిల్లా నుంచే ప్రాతినిథ్యం ఉన్న ఉమ్మడి పాలమూరు జిల్లా పరిధిలోకి వస్తారు. ఉమ్మడి జిల్లా నుంచి కచ్చితంగా ఒకరికి అవకాశం ఉంటుందని పార్టీవర్గాలు చెబుతున్నాయి. అయితే పరిగి నుంచి ఎమ్మెల్యేగా రెండవసారి ఎన్నికైన డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి మంత్రిపదవిపై ఆశలు పెట్టుకున్నారు. 2006లో పరిగి రాజకీయాల్లోకి అరగేంట్రం చేసిన రామ్మోహన్‌రెడ్డి అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. అప్పట్లో ఇతర పార్టీల నుంచి మంచి అవకాశాలు వచ్చినా పార్టీనే నమ్ముకుని కొనసాగుతూ వచ్చారు. పరిగి నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన టీఆర్ఆర్ రెండు పర్యాయాలు విజయం సాధించిన సంగతి తెలిసిందే. పరిగిలో కాంగ్రెస్ అంటనే రామ్మోహన్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి అంటనే కాంగ్రెస్ అన్న విధంగా పార్టీని తన భుజస్కంధాలపై వేసుకుని నడిపించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా జిల్లాలోని పరిగి, వికారాబాద్, తాండూరు, కొడంగల్ నియోజకవర్గాలన్ని కాంగ్రెస్ గెలుపులో ఆయన కీలక పాత్ర పోషించారు. కొడంగల్ నుంచి ఉమ్మడి పాలమూరు జిల్లా పరిధిలోకి తీసుకుంటే, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఒక మంత్రి పదవి దక్కాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి జిల్లాలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, ఇబ్రహింపట్నం మల్‌రెడ్డి రంగారెడ్డిలు ఇద్దరూ మంత్రి పదవి కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి మధ్యలో పార్టీమారి వచ్చినప్పటికీ, రామ్మోహన్‌రెడ్డి మాత్రం నాటి నుంచి ఒకేపార్టీలో కొనసాగుతున్నారు. పరిగి రామ్మోహన్‌రెడ్డికి సీఎం రేవంత్‌తోపాటు, ఢిల్లీ హైకండ్ పెద్దలతో సత్సంబంధాలు ఉన్నాయి. ఆరు మాసాలుగా కూడా ప్రభుత్వవిధానాలు, పార్టీ వ్యవహారాల్లో విపక్షాల విమర్శలకు దీటుగా సమాధానం ఇవ్వడంతో రామ్మోహన్‌రెడ్డి కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే టీఆర్ఆర్ ఢిల్లీ పెద్దలను కలిశారు. ఖర్గే, రాహుల్‌తోపాటు, ఇతరులను కలిసి విన్నవించినట్లు సమాచారం. రాష్ట్ర క్యాబినెట్‌లోకి ఇంకా ఆరుగురిని మంత్రివర్గంలోకి తీసుకోవాల్సి ఉంది. ఆరుగురిలో తన పేరు ఉంటుందని రామ్మోహన్‌రెడ్డి భావిస్తున్నారు. జిల్లా నుంచి రామ్మోహన్‌రెడ్డికి మంత్రి పదవి రావాలని పార్టీ శ్రేణులు కూడా కోరుతున్నారు.

నెమలిని కాల్చిన ఘటనాస్థలం పరిశీలన


కులకచర్ల, జూన్ 6: వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం ఈర్లవాగు తండా పంచాయతీ పరిధిలోని పాచావుకుంట తండా సమీపంలో జాతీయ పక్షి నెమలిని కాల్చిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ఘటనాస్థలాన్ని అధికారులు గురువారం పరిశీలించారు. పరిశీలించారు. బుధవారం పాచావుకుంట తండా సమీపంలో జాతీయ పక్షి నెమలికి విద్యుదాఘాతంతో మృత్యువాతపడిన నెమలిని గమనించిన తండా వాసులు నీల్యానాయక్, గోబ్రానాయక్‌లు నెమలి ఈకలు పీకి అక్కడే కాల్చుకు తిన్నారు. ఇందుకు


నెమలిని కాల్చిన స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

సంబంధించిన నెమలిని కాల్చిన ఈకలు అక్కడే ఉన్నాయి. ఈ ఘటనపై తండా వాసులు కొందరు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు అటవీశాఖ సెక్షన్ అధికారి ప్రవీణ్‌కుమార్, బీట్ అధికారి జమీరోద్దీన్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అక్కడున్న నెమలి ఈకలను స్వాధీనం చేసుకున్నారు. వన్యప్రాణుల సంరక్షణ సెక్షన్ కింద ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.













బుగ్గరామేశ్వరంలో నవగ్రహ పాశుపత హోమం

» పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, జూన్ 6: వికారాబాద్‌లోని శ్రీబుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నవగ్రహ పాశుపత హోమం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. హోమ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమగుండంలో పూర్ణహోతి సమర్పించి శ్రీ బుగ్గ రామయ లింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డంప్రసాద్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, వికారాబాద్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మంజుల రమేష్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ సత్యంసేట్, పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ కిషన్ నాయక్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ చిగుళ్లపల్లి రమేష్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రామచంద్రరెడ్డి కౌన్సిలర్లు మురళి పాల్గొన్నారు.


పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి దంపతుల పూజలు


పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ గడ్డంప్రసాద్ కుమార్

పరిగి ఎమ్మెల్యే ఎమ్మెల్యే పూజలు

పరిగి, జూన్ 6: వికారాబాద్‌లోని శ్రీబుగ్గరామేశ్వరస్వామి దేవాలయాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. శాసనసభ స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ నవగ్రహ పశుపథహోమాన్ని నిర్వహించారు. పరిగి ఎమ్మెల్యే దంపతులు కూడా హోమంలో కూర్చొన్నారు. స్వామికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

గ్రూప్-1 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

» వీడియో కాన్ఫరెన్స్‌లో రంగారెడ్డి కలెక్టర్ శశాంక

రంగారెడ్డి అర్బన్, జూన్ 6 : గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు రంగారెడ్డి కలెక్టర్ శశాంక తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ రవిగుప్తా, టీజీపీఎస్సీ ఛైర్మన్ మహేందర్‌రెడ్డి వివిధ జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ శశాంక మాట్లాడుతూ ఈనెల 9న జరుగనున్న గ్రూప్-1ప్రిలిమ్స్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని తెలిపారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి అన్ని ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లు అందించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో 55,692 మంది అభ్యర్థులు గ్రూప్-1 పరీక్ష రాయనుండగా, వారి కోసం 93 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బయోమెట్రిక్ విధానం అమలులో ఉన్నందున అభ్యర్థులు కనీసం రెండు గంటల ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా చూస్తామన్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆబ్జెక్టివ్ ప్రశ్నలతో ఓఎంఆర్ పద్ధతిలో ప్రిలిమినరీ పరీక్ష జరుగుతుందని, అభ్యర్థులను ఉదయం 9 గంటల నుంచి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించడం జరుగుతుందని, పది గంటలకు మెయిన్ గేట్లు మూసివేస్తారని తెలిపారు. బయోమెట్రిక్ హాజరు స్వీకరణ కోసం ఈసారి ప్రత్యేకంగా ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మహిళా పోలీసులు, ఇతర మహిళా సిబ్బందిని సైతం కేంద్రాల వద్ద నియమించడం జరుగుతుందని తెలిపారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. రీజినల్ కో-ఆర్డినేటర్, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. వీసీలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక

మహేశ్వరంలో మహిళా సంఘాల పనితీరు భేష్

» జాతీయ గ్రామీణాభివృద్ధి శిక్షణా కేంద్రం మేనేజర్ అభిషేక్

మహేశ్వరం, జూన్ 6 : మహేశ్వరంలో మహిళా సంఘాల పనితీరు బాగుందని, దీని ద్వారా మహిళలు మరింత ఆర్థికాభివృద్ధి చెందుతున్నారని జాతీయ గ్రామీణాభివృద్ధి శిక్షణా కేంద్రం (ఎన్ఐఆర్డీ) బృందం మేనేజర్ కితాబిచ్చారు. ఈమేరకు గురువారం మహేశ్వరం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కేంద్రాన్ని ఆయన ఆధ్వర్యంలో ఎన్ఐఆర్డీ బృందం సందర్శించింది. పంజాబ్, జార్ఖండ్, పుదుచ్చేరి, కర్ణాటక, చత్తీస్‌ఘడ్, బిహార్ రాష్ట్రాలకు చెందిన గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతినిధుల బృందం పాల్గొని మహిళా సంఘాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేనేజర్ అభిషేక్ మాట్లాడుతూ మహిళలు స్వయం సంఘాల ద్వారా వివిధ బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని జీవనోపాధితో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందడం ఎంతో అభినందనీయమన్నారు. ఇలాంటి మహిళా సంఘాల పనితీరును దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రచారం చేసి మహిళలను చైతన్యం చేసేందుకు కృషి చేస్తామన్నారు. మహిళా సంఘాలకు ఇక్కడి ప్రభుత్వం కూడా అన్నివిధాలుగా సహకరించడం వంటి ప్రోత్సాహకాలు బాగున్నాయన్నారు. ఇలాంటి సదవకాశాలను మహిళలు వినియోగించుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శైలజారెడ్డి, ఏపీఎం సత్యనారాయణ, మండలంలోని వివిధ గ్రామాల మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


మహిళా సంఘాల పనితీరును తెలుసుకుంటున్న ఎన్ఐఆర్డీ ప్రతినిధుల బృందం




బక్కని నర్సింహులును సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం

» 12న ఊరూరా విజయోత్సవాలు

» అధికారమే లక్ష్యంగా పనిచేస్తాం

» టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు

షాద్‌నగర్ అర్బన్, జూన్ 6: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించిన తెలుగు దేశం పార్టీకి తెలంగాణలో సైతం పూర్వ వైభవం వస్తుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించడంతో షాద్‌నగర్‌లో గురువారం టీడీపీ నాయకులు బక్కని నర్సింహులును సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ టీడీపీకి మంచి రోజులు వచ్చాయని, దేశంలోనే అత్యంత సహనం కల్గిన నాయకుడు నారా చంద్రబాబునాయుడని, అలాంటి వ్యక్తికి వచ్చినన్ని కష్టాలు మరెవ్వరికీ రాలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ... విభజన తరువాత ఏపీలో ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ప్రజా సేవయే లక్ష్యంగా రాష్ట్రాల అభివృద్ధి కోసం శ్రమించారని గుర్తుచేశారు. ఒక్క అవకాశం ఇవ్వండని ఏపీలో అధికారంలోకి వచ్చి జగన్ అరాచక పాలనతో టీడీపీ నాయకులతో పాటు ఆ రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారని అన్నారు. రాష్ట్రం సైతం అభివృద్ధిలో వెనుకబడి పోయిందన్నారు. అసెంబ్లీలో అనవసరంగా భువనేశ్వరిపై అనుచిత వ్యాఖ్యలు, చంద్రబాబుపై అక్రమ కేసులు.. రిమాండ్‌కు పంపడం, ప్రశ్నించిన వారిపై దాడులు చేయడంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్ పాలనను భరించలేకపోయారని అన్నారు. చంద్రబాబు వస్తేనే అక్కడి ప్రజలకు భవిష్యత్ ఉంటుందని భావించి కులమతాలకు అతీతంగా తెలుగు దేశం పార్టీ కూటమికి ఓట్లు వేసి, వైసీపీని కూకటి వేళ్ళతో పీకేశారని అన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావడంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలే కాదు, తెలుగు ప్రజలందరూ సంతోషపడుతున్నారని తెలిపారు. ఈ నెల 12న 4వ సారి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేయబోతున్న సందర్భంగా తెలంగాణలోని ప్రతీ పల్లెలో విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు సైతం తెలంగాణపై ప్రత్యేక దృష్టి పెడతారని, పార్టీకి పూర్వవైభవం తెచ్చి, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి క్యాడర్‌ను సన్నద్ధం చేస్తారని అన్నారు. తానెప్పుడూ పదవులు అడగలేదని, పదవి ఇచ్చినా.. ఇవ్వకపోయినా.. పార్టీ పటిష్టత కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తానని బక్కని నర్సింహులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, ఆన్మారి వెంకటయ్య, గంధం ఆనంద్, కానుగు రాంభూపాల్, అనంతం తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందాలి

చేవెళ్ల, జూన్ 6 : మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వృద్ధి చెందాలని మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన తెలిపారు. భారత జాతీయ మహిళా సమాఖ్య 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం సీపీఐ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలోని సీపీఐ కాలనీ-2లో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్నా.. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అవుతున్నా.. మహిళలకు పూర్తి హక్కులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. మహిళలు అన్నిరంగాల్లో చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. ఎన్ని చట్టాలు వచ్చినా, ప్రభుత్వాలు మరినా మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మహిళలు అన్యాయానికి గురైతే సీపీఐ ముందుండి పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కోచబోని నీలమ్మ, చేవెళ్ల మండల అధ్యక్షురాలు వడ్ల మంజుల, జిల్లా కమిటీ సభ్యురాలు కమల, రమాదేవి, వెంకటమ్మ, సువర్ణ, అంజమ్మ, రేణుక, జయమ్మ, విజయ, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.


జెండాను ఆవిష్కరణ చేస్తున్న రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు
- విద్యార్థులతో కలిసి సర్కారు స్కూళ్లలో ప్రవేశాలపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు



షాద్‌నగర్ రూరల్ : ర్యాలీలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు



షాబాద్ : ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కొత్తూర్, జూన్ 6: బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో అరుంధతి, ఎంఈవో కిష్టారెడ్డి, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగోర్‌నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేశంపేట : బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కేశంపేట ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలం పరిధిలోని కొత్తపేట గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఆయన ఇన్‌చార్జి ఎంఈవో మనోహర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి పౌరుడు చదువుకోవాలని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని వివరించారు. 5 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరిని పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చంద్రశేఖర్, ఏపీఎం భగవంతు, పంచాయతీ కార్యదర్శి మల్లేష్, పీఆర్‌టీయూ మండలశాఖ అధ్యక్షుడు శ్రీనివాస సాగర్, ఉపాధ్యాయులు సాయిప్రసాద్, అబ్దుల్ బారీ, శిరీష, సుజాత, పీఈటీ శిరీష, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఎన్. జ్యోతి, జె. జ్యోతిలో పాల్గొన్నారు.

షాద్‌నగర్ రూరల్ : చదువుతోనే మనిషికి ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందని ఎంపీడీవో బన్సీలాల్ తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఫరూఖ్‌నగర్ మండలం రాయికల్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను తల్లీదండ్రులు విధిగా పాఠశాలకు పంపించాలని సూచించారు. అలాగే మైనర్లను పనిలో పెట్టుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఈవో శంకర్ రాథోడ్, హెచ్‌ఎంలు జయమ్మ, కృష్ణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చౌదరిగూడ : బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. జిల్లేడ్ చౌదరిగూడ మండల పరిధిలోని జిల్లేడ్‌లో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న విద్యను, ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న విధానాలను ప్రజలకు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను పనులకు పంపించకుండా చదువుకునేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాబురావు, చౌదరిగూడ ఇన్‌చార్జీ హెచ్‌ఎం విల్సన్ సునీల్, పాఠశాల హెచ్‌ఎం పతంజలి, పడకంటి వెంకటేష్, రఘు అంగన్‌వాడీ టీచర్ అనీష్‌బేగం, పంచాయతీ కార్యదర్శి సమత, విద్యార్థులున్నారు.

షాబాద్ : ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తాయని మండల నోడల్ ఆఫీసర్ లక్ష్మణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తాయని, ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది పేదవిద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో అయితే ఇంటర్, డిగ్రీ చదివిన వారే పాఠాలు బోధిస్తారని, ప్రభుత్వ పాఠశాలల్లో బీఈడీ చదివిన వారు బోధిస్తారన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోవిందు, యామిని, హనుమంతు, ప్రశాంత్, లక్ష్మీ హీన, ఉపాధ్యాయులు నర్సింహులు, సీఆర్పీ లింగం, పంచాయతీ కార్యదర్శి అనిత, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : బడీడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ఇబ్రహీంపట్నం ఇన్‌చార్జి ఎంపీడీవో క్రాంతికిరణ్ తల్లిదండ్రులను కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ బడుల్లోనే చక్కటి విద్యాబోధన, నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. మధ్యాహ్న భోజనం, యూనిఫాం, పాఠ్య పుస్తకాలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాస్, ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు పద్మ, ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు లావణ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులున్నారు.

మంచాల : ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్య బోధించబడుతుందని విద్యాశాఖ జిల్లా అధికారి కృష్ణయ్య, ఎంఈవో వెంకట్‌రెడ్డిలు అన్నారు. మంచాల, నోములలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్య ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను ప్రభుత్వమే పంపిణీ చేస్తుందని చెప్పారు. ఏఎంవో వెంకటేష్, నోడల్ అధికారి రాందాస్, ఆదర్శ పాఠశాల చైర్మన్ నవనీత, ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగప్ప, ఉపాధ్యాయులు బాలూనాయక్, నవనీత, విజయ్‌కుమార్, బాలరాజు, ఐల య్య తదితరులు పాల్గొన్నారు.

ఆదిభట్ల : బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆదిభట్ల ప్రభుత్వ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. బడిబాట కార్యక్రమం విజయవంతం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఆదిభట్ల ఉన్నత, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంలు బుచ్చయ్య, పరమేష్, ఉపాధ్యాయులు అశోక్, రామ్మోహన్, జంగయ్య, విజయలక్ష్మి, బబ్లీ, ఇందిరాదేవి, చైర్మన్ మమత, వీవో సభ్యులు మాధురి, అంగన్‌వాడీ టీచర్లు బేబీ, సుజాత పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య, మౌళిక వసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు అందుతాయని ఎంపీడీవో సరిత అన్నారు. మండలంలోని లేమూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు ఎ.నర్సింహతో కలిసి బడిబాట ర్యాలీని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధనలు ఉంటుందన్నారు. గత విద్యాసంవత్సరంలో ప్రవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు వచ్చాయన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించాలని తల్లిదండ్రుకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు : లేమూరులో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో సరిత



ఆదిభట్ల : ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఎంపీలకు నాయకుల ఘన సన్మానం





చేవెళ్ల : ఈటల రాజేందర్, విశ్వేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న చేవెళ్ల మండల బీజేపీ నాయకులు



కేశంపేట : డీకే అరుణకు అభినందనలు తెలుపుతున్న కేశంపేట నాయకులు

చేవెళ్ల/కేశంపేట, జూన్ 6 : పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎంపీగా గెలిచిన ఈటల రాజేందర్‌ను చేవెళ్ల మండల బీజేపీ నాయకులు గురువారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చేవెళ్ల మండల సీనియర్ నాయకులు ఆంజనేయులుగౌడ్, అతెల్లి శ్రీనివాస్, దేవుని శర్వలింగం, కుమ్మరి యాదగిరి, వడ్డె రాంచందర్, శంకరచారి, హన్మంతు తదితర నాయకులు కలిసి రాజేందర్‌ను శాలువతో సన్మానించి, పూల బొకే అందించారు. అలాగే కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని చేవెళ్ల మండల నాయకులు కలిశారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో ఎంపీని చేవెళ్ల మండల బీజేపీ అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు మార్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపై కషాయం జెండా ఎగరవేయడం గొప్ప విషయమన్నారు. పార్టీ గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలకు, నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. మండల యువ నాయకులు మల్గారి వైభవ్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, అశోక్, ఇంద్రాకరణ్‌రెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు. అలాగే డీకే అరుణను కేశంపేట బీజేపీ నాయకులు గురువారం ఉదయం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తపేటకు చెందిన మాజీ వైస్ ఎంపీపీ పసుల నర్సింహ యాదవ్ నేతృత్వంలో మహబూబ్‌నగర్‌కు తరలివెళ్లిన డీకే అరుణను ఆమె నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చింతకుంటపల్లి గ్రామానికి చెందిన పారేశ్, సంగెం గ్రామానికి చెందిన చౌడం శ్రీనివాస్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కృష్ణలు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రమేష్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మహేష్, తిరుపతి, కుమారస్వామి, చందు, అల్లం ప్రతాప్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శివశంకర్ యాదవ్, అనిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సన్మానం

మంచాల : మండలానికి చెందిన కాంగ్రెస్ నేతలు భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్తకంగా కలిసారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు నియోజకవర్గ అభున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మంచాల పీఏసీఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్, వెదిరె హన్మంత్‌రెడ్డి, వేణుగోపాల్‌రావు, ఎంపీటీసీ ఎడమ నరేందర్‌రెడ్డి, ముచ్చర్ల వెంకటేష్, పగడాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని శాలువాతో సత్కరిస్తున్న కాంగ్రెస్ నేతలు

బాధిత కుటుంబానికి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్

తలకొండపల్లి , జూన్ 6: మండల పరిధిలోని పడకల్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ బండగల్ల పెంటయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని గురువారం బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. పెంటయ్య మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన కుమారుడు బండగల్ల చందు, కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ప్రవీణ్ కుమార్ తెలిపారు.పరామర్శించిన వారిలో నాయకులు శంకర్, శేఖర్, శ్రీశైలం యాదవ్, విజయ్‌కుమార్, చందు, కృష్ణ, నర్సింహ్మా, రవి, తదితరులు ఉన్నారు.

సంక్షిప్తంగా..

ఆమనగల్లు : మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు ప్రతిభ నగర్, ఉదయ్ నగర్, శివాలయం నగర్ కాలనీలలో కమిషనర్ వసంత వార్డు కౌన్సిలర్ లక్ష్మణ్‌తో కలిసి పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు వర్షపు నీరు పారుదల లేక, మురుగు నీరు ఇళ్ల మధ్యల చేరుతుందని తెలిపారు. పాత నల్లాల బావిలోకి నీరు చేరి తాగునీరు కలుషితమవుతుందని స్థానికులు కమిషనర్ దృష్టికి తెచ్చారు. మంజూరైన అంతర్గత మురుగు కాల్వ నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయించాలని కౌన్సిలర్ లక్ష్మణ్ కోరారు. వసంత సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వార్డు ఆఫీసర్ సంతోష, తదితరులు న్నారు.

కందుకూరు : మండల కేంద్రంలో 18 సంవత్సరాలు నిండిన యువతకు నూతనంగా లయన్స్ క్లబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కందుకూరు క్లబ్ చాటర్ అధ్యక్షులు గడ్డం మహేంద్రకుమార్‌రెడ్డి, కార్యదర్శి తాళ్ల అంజయ్యలు తెలిపారు. మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల క్రితం మండలంలో కందుకూరు లయన్స్ క్లబ్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో సీనియర్స్ అధికంగా ఉన్నారని, యువత కోసం ప్రత్యేకంగా క్లబ్‌ను ప్రారంభించడానికి క్లబ్ సభ్యులు నిర్ణయించినట్లు చెప్పారు. సమాజసేవకు సమయం కేటాయించడానికి ఆసక్తిగలవారు 98484 82646, 9440996939 నెంబర్లను సంప్రదించాలన్నారు.

చౌదరిగూడ : జిల్లేడ్ చౌదరిగూడ మండల సర్వసభ్య సమావేశం నేడు(శుక్రవారం) నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఉదయం 10గంటలకు ఎంపీపీ యాదమ్మ అధ్యక్షతన సమావేశం ఉంటుందన్నారు.

మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి



మంచాల : నర్సరీని సందర్శించి సూచనలిస్తున్న ప్రత్యేకాధికారి శాంతిశ్రీ

మంచాల, జూన్ 6 : నాటిన ప్రతీ మొక్కను సంరక్షించేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకోవాలని మండల ప్రత్యేకాధికారి శాంతిశ్రీ యంత్రాంగానికి సూచించారు. మంచాల, లింగంపల్లి గ్రామాల్లో గురువారం నర్సరీ, పారిశుధ్యం నిర్వహణ తదితర పనులను పరిశీలించారు. ముందుగా మంచాలలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పాఠశాల విద్యార్థులు యూనిఫాం స్టిచ్చింగ్ పనులను పరిశీలించారు. అనంతరం నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ సిబ్బందిని ఆదేశించారు. ఆదర్శపాఠశాలలో కొనసాగుతున్న మౌళిక వసతుల కల్పన పనులను పరిశీలించారు. లింగంపల్లి గ్రామపంచాయతీలో రికార్డులను పరిశీంచారు. ఎంపీవో తేజ్‌సింగ్, ఏపీఎం శోభ, పంచాయతీ కార్యదర్శి శిరీష, సూపర్‌వైజర్ కల్పన తదితరులున్నారు.



యాచారం : ధర్మన్నగూడలో మొక్కలు నాటుతున్న ఉపాధి కూలీలు

గ్రామాల్లో మొక్కలు నాటిన ఉపాధి కూలీలు

యాచారం : మండలంలోని పలు గ్రామాలలో గత నాలుగైదు రోజులుగా అడపాదడపా వర్షాలు కురవడంతో ఉపాధి కూలీలు రోడ్లకిరువైపులా మొక్కలు నాటుతున్నారు. హరిత హారం నర్సరీల నుంచి మొక్కలు తెచ్చి రోడ్ల కిరువైపులా నాటుతున్నారు. గురువారం ధర్మన్నగూడ, కుర్మిద్ద, తాటిపర్తి తదితర గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటారు.

శనైశ్చరాలయానికి పోటెత్తిన భక్తులు

- ప్రత్యేక పూజలు, అభిషేకాలు



దర్శనం కోసం బారులు తీరిన భక్తులు



శనీశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జడ్పీటీసీ తన్వీరాజు

శంషాబాద్ రూరల్, జూన్ 6 : మండల పరిధిలోని మదన్‌పల్లి శనైశ్చరాలయానికి భక్తులు పోటెత్తారు. శనైశ్వరుడి పుట్టినరోజు, అమావాస్య ఒకేరోజు రావడంతో నగరంతో పాటు వివిధ జిల్లాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం 5.30 గంటలకు ప్రారంభమైన ప్రత్యేక పూజలు సాయంత్రం వరకు కొనసాగాయి. శనీశ్వరుడు పుట్టినరోజు పూజలు నిర్వహిస్తే సకల దోషాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. అందుకోసమే ఉదయం నుంచి క్యూలైన్లలో నిల్చొని స్వామివారిని దర్శనం చేసుకున్నారు. జడ్పీటీసీ నీరటి తన్వీరాజు దంపతులు వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. మహా శనియజ్ఞం, పుష్పాభిషేకం, జలాభిషేకం, పాలాభిషేకం తదితర పూజలు నిర్వహించారు. దాదాపు స్వామిజీ దర్శనానికి గంట సమయం పట్టింది. రెండు తెలుగు రాష్ట్రాలలోనే అతిపెద్ద విగ్రహం కావడంతో శనైశ్చరాలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ ట్రస్ట్ చైర్మన్ స్వామిజీ శంకర రాజు ముఖియా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనీశ్వరుడి జన్మదినం రోజు పూజలు చేయడం అదృష్టంగా భావిస్తున్నామని భక్తులు తెలిపారు. శంకరరాజు ముఖియా మాట్లాడుతూ అమావాస్య, శనీశ్వరుడి పుట్టిన రోజు కావడంతో పూజలు నిర్వహించిన భక్తులకు శనిదోశాలు తొలగిపోతాయని చెప్పారు. ఇలాంటి రోజు పదేళ్లకోసారి వస్తుందని తెలిపారు. భక్తులు ఐదు వారాలు తప్పకుండా ప్రత్యేక పూజలు నిర్వహిస్తే నర దృష్టి దోషం, వాస్తు దోషం తొలగిపోతాయని తెలిపారు. రాజకీయ నాయకులేకాకుండా పూజల్లో పోలీస్ ఉన్నతాధికారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న తల్లోజు ఆచారి

కడ్తాల్/ఆమనగల్లు , జూన్ 6: ప్రాణాపాయ స్థితిలో ఉన్న తోటి ప్రాణిని కాపాడడంలో రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారని ఎన్‌బీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. రక్తదానం పై ప్రజలు అపోహలు వీడాలని ఆయన కోరారు. ఆమనగల్లు పట్టణంలోని బస్టాండ్ ఎదుట గురువారం బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ పద్మ అనిల్, బీజేపీ ఆమనగల్లు మున్సిపల్ కన్వీనర్ శ్రీకాంత్ సింగ్‌లతో కలిసి ఆచారి ప్రారంభించారు. శిబిరంలో 128 మంది రక్తదానం చేశారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ శేఖర్‌రెడ్డి, కో-కన్వీనర్ గోరటి నర్సింహ, అండేకార్ భగీరథ్, కౌన్సిలర్లు సుండూరు ఝాన్సీశేఖర్, యాదమ్మశ్రీశైలం యాదవ్, లక్ష్మణ్, విజయ్‌కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఆచారి జన్మదిన వేడుకలు ఆమనగల్లు, కడ్తాల మండల కేంద్రాలలో అట్టహాసంగా నిర్వహించారు. ఆచారి పాల్గొని బీజేపీ, బీజేవైఎం నాయకులు, అభిమానులతో కలిసి కేక్‌కట్ చేశారు. పలుచోట్ల మొక్కలు నాటారు. సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆచారిని నాయకులు సత్కరించి అభినందించారు.

క్రైం కార్నర్

అక్రమంగా తరలిస్తున్న 14 ఆవులు పట్టివేత

యాచారం, జూన్ 6 : నల్గొండ జిల్లా మల్లేపల్లి సంత నుంచి హైదరాబాద్‌లోని కబేళాకు తరలిస్తున్న 14 ఆవులను గురువారం యాచారం పోలీసులు పట్టుకున్నారు. మల్లేపల్లి సంతలో రమేష్, నరేందర్‌ల నుంచి ఆవులను కబేళా నిర్వాహకులు కొనుగోలు చేశారు. అనంతరం వాటిని ఓ ట్రక్కులో హైదరాబాద్‌లోని కబేళాకు తరలిస్తుండగా.. యాచారం పోలీసులు మాల్‌లో చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నారు. డ్రైవర్ శివను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నగరంలోని గోశాలకు ఆవులను తరలించారు. నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటనారాయణ చెప్పారు.

పట్టుబడిన సారా. మద్యం బాటిళ్లు ధ్వంసం

ఆమనగల్లు, జూన్ 6 : శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో బెల్టు దుకాణాదారుల నుంచి స్వాధీనం చేసుకున్న సారా, మద్యం బాటిళ్లను గురువారం ఆమనగల్లు ఎక్సైజ్ కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఉజ్వలారెడ్డి పర్యవేక్షణలో ఎక్సైజ్ అధికారులు ధ్వంసం చేశారు. ఎన్నికల సమయంలో ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల, మాడ్గుల మండలాల్లోని వివిధ గ్రామాలలో శాసనసభ, ఎంపీ ఎన్నికల సమయంలో ఎక్సైజ్ అధికారులు బెల్టుదుకాణాదారుల నుంచి మద్యం, సారా స్వాధీనం చేసుకున్నారు. ఆమనగల్లు ఎక్సైజ్ పరిధిలో 31 కేసులు నమోదు చేసి 116 లీటర్ల సారా, 136 లీటర్ల మద్యం, 31 లీటర్ల బీర్‌ను స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఉజ్వలారెడ్డి, డీటీఎఫ్ సత్యనారాయణ, సీఐ బద్యానాథ్‌చౌహాన్‌ల సమక్షంలో ధ్వంసం చేశారు. కార్యక్రమంలో ఎస్సైలు కృష్ణప్రసాద్, అరుణ్‌కుమార్, శంకర్ తదితరులున్నారు.

10 వరకు యూనిఫాంలు అందించాలి



యూనిఫాంల తయారీని పరిశీలిస్తున్న డీఆర్‌డీవో శ్రీలత

కడ్తాల్, జూన్ 6: పాఠశాలల పున: ప్రారంభం నాటికి విద్యార్థుల యూనిఫాంలను అందించాలని డీఆర్‌డీవో శ్రీలత ఐకేపీ అధికారులు, మహిళా సంఘాల సభ్యులకు సూచించారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయాన్ని గురువారం డీఆర్‌డీవో సందర్శించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో తయారు చేస్తున్న విద్యార్థుల యూనిఫాంలను పరిశీలించారు. ఈనెల 10 వరకు అందించాలని తెలిపారు. ఎంపీడీవో సుజాత, ఏపీఎం రాజేశ్వరి, వీవోఏలు, తదితరులు ఉన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

- హైదరాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీదేవి

హైదరాబాద్ సిటీ, జూన్ 6 : తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జూన్ 8న (శనివారం) రంగారెడ్డి జిల్లాలోని అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీదేవి తెలిపారు. ఇప్పటివరకు కోర్టు ముందుకురాని కేసులు కానీ, కోర్టుల్లో పెండింగ్ ఉన్న కేసులు కానీ పరిష్కరించుకునే/రాజీ చేసుకునేందుకు లోక్ అదాలత్ మంచి వేదికని పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో కేసు దాఖలు చేసినపుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసు లోక్ అదాలత్‌కు వచ్చి పరిష్కరించుకున్నట్లయితే, కోర్టులో చెల్లించిన ఫీజు కూడా వాపసు చేస్తామన్నారు. లోక్‌అదాలత్ ద్వారా కేసు పరిష్కరించుకుంటే ఇరువర్గాలు గెలిచినట్టేనని, రాజీమార్గమే రాజమార్గమని వెల్లడించారు. లోక్ అదాలత్‌ల ద్వారా సమయం, డబ్బు వృథా కాకుండా ఉంటుందని, జాతీయ లోక్ అదాలత్‌లో.. రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు, మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు.. ఇలా రాజీకి వీలున్న కేసులను సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



శివ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

ఆమనగల్లు, జూన్ 6: మండల కేంద్రంలో ఫార్చ్యూన్ బట్టర్‌ఫ్లై సిటీలో హత్యకు గురైన గుండెమోని శివగౌడ్, శేషగారి శివగౌడ్‌ల మృతదేహాలను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాలను పరిశీలించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని తెలిపారు. అదేవిధంగా వెల్దండ మండలం పెద్దాపూర్‌లో పిడుగుపాటుకు గురై మృతిచెందిన కృష్ణవేణి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. గాయపడ్డ కృష్ణయ్య, ఈదమ్మలను పరామర్శించారు. రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు.

గోవిందాయిపల్లిలో పోలీస్ పికెట్ ఏర్పాటు

కడ్తాల్, జూన్ 6: మండల పరిధిలోని గోవిందాయిపల్లిలో పోలీసు పికెట్ ఏర్పాటుచేశారు. మండల కేంద్రం సమీపంలో ఫార్చ్యూన్ బట్టర్‌ఫ్లై సిటీలో గ్రామానికి చెందిన చెందిన గుండమోని శివగౌడ్, శేషగారి శివగౌడ్‌లు దారుణ హత్యకు గురయ్యారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందు జాగ్రత్తగా కడ్తాల సీఐ శివప ప్రసాద్ ,ఎస్‌ఐ వరప్రసాద్ లు ప్రత్యేక బలగాలతో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

ఆమనగల్లు, జూన్ 6 : పట్టణంలోని ఎక్సైజ్ అధికారులు పలు కేసుల్లో పట్టుకున్న వాహనాలను గురువారం వేలం వేశారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఉజ్వలారెడ్డి, సీఐ బద్యానాథ్‌చౌహాన్‌ల ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు ప్రభుత్వం రూ.37వేలు నిర్ణయించగా రూ.89.444వేలం పాటలో విక్రయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కృష్ణప్రసాద్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విక్రయించిన విత్తనాలకు రశీదులు ఇవ్వాలి

కడ్తాల్, జూన్ 6: విక్రయించిన ఎరువులు, విత్తనాలకు సంబంధించి డీలర్లు విధిగా రైతులకు రశీదులు ఇవ్వాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీలత కోరారు. అధిక ధరలకు విత్తనాలు విక్రయించినా, కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తప్పవని అన్నారు. మండలంలోని ముద్విన్‌లో గురువారం ఎరువులు, విత్తన దుకాణాలను ఏవో శ్రీలత తనిఖీ చేశారు. రికార్డులు, విత్తన నిల్వలను పరిశీలించారు. ఈ-పాస్ ద్వార మాత్రమే ఎరువులు విక్రయించాలని డీలర్లకు ఆదేశించారు. నకిలీ విత్తనాలు ఎవరైన విక్రయించి రైతులను మోసగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు విధిగా రశీదులు తీసుకోవాలని సూచించారు. అధీకృత డీలర్లు దుకాణాల ఎదుట ధరల పట్టిక, ఎరువుల నిల్వలను సూచించే బోర్డులు ఏర్పాటు చేయాలని శ్రీలత కోరారు. తనిఖీలో ఏఈవో అభినవ్, డీలర్లు తదితరులు ఉన్నారు.

వంశీచంద్‌కు అనంతరెడ్డి సన్మానం



వంశీచంద్‌ను సన్మానిస్తున్న జక్కు అనంత రెడ్డి

ఆమనగల్లు, జూన్ 6: ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ సభ్యుడు చల్లా వంశీచంద్ రెడ్డిని గురువారం ఆమనగల్లు వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు నిట్ట నారాయణలు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను వంశీకి వివరించినట్లు అనంతరెడ్డి తెలిపారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ నాయకుడు విజయ్‌రాథోడ్ తదితరులు ఉన్నారు.